క్లుప్తంగా

నేడు ఆత్మీయ సమ్మేళనం

మాగనూర్: మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులకు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అవుతారని వివరించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సొంత ఖర్చుతో వాహనం ఏర్పాటు



ధన్వాడ: గున్ముక్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ధన్వాడలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన ప్రవీణ్‌రెడ్డి స్పందించారు. సొంతఖర్చులతో విద్యార్థులకోసం ఆటోలను ఏర్పాటు చేశారు. కాగా బస్సు సౌకర్యం లేకపోవడంతో గున్ముక్ల, మంత్రోనిపల్లి, యాంనోనిపల్లి గ్రామాల నుంచి ధన్వాడకు రావడానికి తప్పనిసరి పరిస్థితిలో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

నిత్యం నరకమే



ధన్వాడ: కిష్టాపూర్ గ్రామం నుంచి గోటూర్ వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రహదారిని పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. బీటీ రోడ్డు వేసేందుకు కంకర వేసి వదిలేయడంతో ప్రయాణం చేయడానికి అవస్థలు పడుతున్నామని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు కంకర వల్ల అదుపు తప్పి కిందపడుతున్నారని అంటున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. రోడ్డు పనులు మంజూరు చేసి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి చేయక పోవడంపై పెదవి విరుస్తున్నారు. వెంటనే పనులు పునఃప్రారంభించి పూర్తిచేయాలని కోరుతున్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

అమరచింత: ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ చేతుల మీదుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సింధుజ, కమిషనర్ రమేష్, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తపరీక్షలు

అమరచింత: చిన్నారుల్లో ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు రక్త పరీక్షలను నిర్వహిస్తుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ అన్నారు. మండలంలోని నందిమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఒకటి, రెండు తరగతులు చదువుతున్న చిన్నారుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో ప్రతిభ

అమరచింత: పోషణ పక్వాడ్ సంబరాల సందర్భంగా మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, పోస్టర్ డిజైనింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన అమరచింత విద్యార్థులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అమరచింత జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హరిక వ్యాసరచనలో మొదటి బహుమతి సాధించింది. అదేవిధంగా హరీష్ పోస్టర్ డిజైనింగ్‌లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్ఎం బలరాముడు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు తెలిపారు.

పేపర్ లీకేజ్‌పై విచారణ చేపట్టాలి

చిన్నచింతకుంట: టీఎస్పీఎస్ పేపర్ లీకేజీ ఉదంతంపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు. దీంతో రాష్ట్రంలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. పేపర్ లీకేజీ కారణంగా నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

కల్యాణలక్ష్మి పేదలకు వరం

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మాగనూర్‌లో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణా: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 83 మందికి కల్యాణలక్ష్మి, ఒకరికి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తహసీల్దార్ వైపీ రమేష్, డీటీ సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజప్పగౌడ, మక్తల్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్, నాయకులు శివరాజ్‌పాటేల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివప్ప, మాజీ సర్పంచ్ మహాదేవ్, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు వరంగా మారాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మాగనూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి (72), షాదీ ముబారక్ (10) చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ అమీర్, ఆర్ఐ శ్రీశైలం, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభం..

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రైతుల కోసం తీసుకువచ్చిన డ్రోన్ స్ప్రేయర్‌ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని అన్నారు. అందులో భాగంగా వచ్చిన ఈ డ్రోన్ స్ప్రేయర్ రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మక్తల్: అనుగొండలో ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, సర్పంచ్ గడ్డ రమేష్, ఎంపీటీసీ పద్మ , మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మక్తల్: పట్టణంలో నిర్వహించిన షూటింగ్‌బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఉపాధ్యక్షుడు గోపాలం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులకు గత నెల 20 నుంచి ఉచితంగా క్యాంపు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చామన్నారు. ఈ నెల చివరివారంలో మక్తల్‌లోనే జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ నర్సింహగౌడ్, అధ్యక్షుడు తాన్‌సింగ్, సత్యాంజనేయులు అభినందించారు. అదేవిధంగా మెడల్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, అంబ్రేష్, శ్రీలత, స్వప్న, సునీత తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి వెండి పాదుకలు



కృష్ణా: మండలంలోని గూడెబల్లూర్ గ్రామ పంచాయతి టైరోడ్డుకు చెందిన దుర్గారావ్, అనిత దంపతులు వేంకటేశ్వరస్వామికి నూతన వెండి పాదుకలను చేయించారు. సోమవారం టైరోడ్డులోని భక్తుల ఆధ్వర్యంలో స్వామివారి పాదుకలను గుడెబల్లూర్‌లోని ఆలయం వరకు ఊరేగిస్తూ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు, ఆలయ అభినందిస్తూ సన్మానించారు.

హక్కుల సాధనకు పోరాటం



ధర్నాలో పాల్గొన్న నాయకులు

మద్దూరు: ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర చేపట్టిన ధర్నాలో నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు బస్వరాజ్ యాదవ్, బీసీ నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణ, తదితరులు సోమవారం పాల్గొన్నారు. కాగా చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్, కేంద్రంతో ప్రత్యేక బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ, దేశ బడ్జెట్‌లో బీసీలకు రూ. 2లక్షల కేటాయింపు తదితర డిమాండ్లతో బీసీ సంఘం జాతీయాధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో బస్వరాజ్ మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నా ఏ ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదన్నారు. బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేయాలని, మహిళ బిల్లు ప్రవేశపెడితే ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

నామినేషన్లు నిల్



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి

ఊట్కూరు: గ్రామపంచాయతీలో మత్స్యసహకార సంఘం ఎన్నికలకు సోమవారం ఎలాంటి నామినేషన్లు నమోదు కాలేదని ఎన్నికల అధికారి టైటాస్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణకు గురువారం వరకు అవకాశం ఉందన్నారు. కాగా బుధవారం మాత్రం నామినేషన్ల స్వీకరణ ఉండదన్నారు. అదేవిధంగా 7న పరిశీలన, 8న ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. ఈ నెల 13న ఉదయం 8 గంటల నుంచి ఎన్నికలు ప్రారంభమవుతాయని వివరించారు. మధ్యాహ్నం కౌంటింగ్ చేసి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. గ్రామంలో 740 మత్స్యశాఖ సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారని వివరించారు. ఎస్ఐ రాములు బందోబస్తు ఏర్పాటు చేశారు.

'ఇంటింటికీ బీజేపీ' పోస్టర్ విడుదల

నారాయణపేట రూరల్ : కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించేందుకు చేపట్టిన 'పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమ వాల్ పోస్టర్ ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కో కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీసీలకు అందిస్తున్న సేవలను తెలియజేయాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, రఘువీర్‌యాదవ్, రాము, సత్యనారాయణ, మోహన్, అర్జున్ పాల్గొన్నారు.

5 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

మాగనూర్: మండల పరిధిలోని నేరడగంలో వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా ఈ నెల 05 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకుడు చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ. 15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు అందించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన వారు 9948944968, 9381063045 నంబర్లకు ఫోన్ చేసి తమ సంప్రదించాలని కోరారు.

'పది' పరీక్షలు ప్రారంభం



మరికల్‌లో..



మక్తల్‌లో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



హాల్‌టికెట్ నంబర్లను చూస్తున్న విద్యార్థులు



మద్దూరులో..



మాగనూర్‌లో..

మక్తల్: మండలంలో ఏర్పాటు చేసిన 6 కేంద్రాల్లో సోమవారం పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తంగా 1284 మంది పరీక్షలు రాశారని ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. సీఐ సీతయ్య, ఎస్ఐ పర్వతాలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నర్వ: మండలంలో పదోతరగతి పరీక్షలు సోమవారం తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో కలిపి 442 మంది విద్యార్థులకు 6 మంది గైర్హాజరయ్యారు. కేంద్రాల వద్ద ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మరికల్: మండలంలో రెండు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను పరీక్ష కేంద్రానికి ఆర్టీసీ బస్సుల్లో తరలించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మద్దూరు: మండల కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షల్లో 904 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో మద్దూరు, దోరేపల్లి, పెదిరిపాడ్, మోమినాపూర్, భూనీడ్, నందిపాడ్, పల్లెర్ల విద్యార్థులు ఉన్నారు.

దామరగిద్ద: మండలంలోని రెండు కేంద్రాల పరిధిలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. దామరగిద్దలో 248 మంది, కాన్‌కుర్తిలో 240 విద్యార్థులు పరీక్ష రాశారు. మొత్తం ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్, హనీఫ్ తెలిపారు.

మాగనూర్: మండల కేంద్రంలోని కస్తూర్బాలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని సీఎస్ పురుషోత్తం బాబు తెలిపారు. 232 మంది పరీక్షకు హాజరు అయ్యారు. ఎవరూ గైర్హాజరు కాలేదు. ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. వైద్య సేవలూ విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.

కృష్ణా: మండల కేంద్రంలోని కృష్ణా ఉన్నత పాఠశాలలో సోమవారం పది పరీక్షలు ప్రారంభమయ్యాయి. 284 మందికి 283 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్ ఖాజ అమీరుద్దీన్ తెలిపారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు.

ధన్వాడ: మండల కేంద్రంలో సోమవారం 600 మందిపైగా విద్యార్థులకు పరీక్షలు రాశారు.

ఊట్కూర్: మండలంలో సోమవారం 4 కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 506 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. చీఫ్ సూపరింటెండెంట్ చంద్రశేఖరయ్య, సత్యనారాయణ, దత్తాత్రేయ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



ధన్వాడలో..



ఊట్కూర్‌లో బందోబస్తు



కృష్ణాలో పోలీసుల బందోబస్తు

ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మక్తల్: పంచదేవ్‌పాడులో ఓ రైతు దగ్గర 35 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం కోసం స్థలాన్ని కొనుగోలు చేసినా నేటికి తమ పేర ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయడం లేదని కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ చేయించాలని తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సర్పంచ్ స్పందించి అక్కడి స్థలంలో సీసీరోడ్డు వేయించడానికి ప్రయత్నించగా అది తమ భూమి అని యజమానులు అడ్డుకున్నారని, దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్ కల్పన, కృష్ణ, సత్యన్న, వెంకటయ్య, వెంకటేష్, శరణమ్మ, నర్సిములు, లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

ఊట్కూర్: మండలంలోని పులిమామిడిలో అంగన్‌వాడీ కేంద్రాల కోసం పక్కా భవనాల నిర్మాణం చేపట్టడానికి సోమవారం ఐసీడీఎస్ అధికారులు స్థలాలను పరిశీలించారు. ఇటీవల ' గది ఒకటి ... కేంద్రాలు నాలుగు' అనే శీర్షికన సమస్యపై సాక్షిలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. ఐసీడీఎస్ సీడీపీఓ జయ, సూపర్‌వైజర్ గీతా ఉన్నత పాఠశాల సమీపంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల భవనం, సింగల్ విండో భవనం పక్కన ఉన్న ఖాళీ స్థలాలను స్థలాలను పరిశీలించారు. పీఆర్ ఏఈ జగత్ చంద్ర, కార్యదర్శి రాజేశ్‌ను ఫోన్‌లో సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం



స్వామివారి మూల విరాట్

కృష్ణా : మండలపరిధిలోని గూడెబల్లూర్‌లో స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవనున్నాయి. ఆ రోజు ఉదయం ఉత్సవ విగ్రహాలను కృష్ణానదికి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆలయానికి తీసుకువస్తారు. అదేవిధంగా పల్లకీసేవ, ప్రత్యేకపూజలు చేపడతారు. గురువారం తెల్లవారుజామున ప్రభోత్సవం, శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవం, అదేరోజు సాయంత్రం పాల ఉట్లు తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ మహాదేవమ్మ తాగునీరు, వసతి, భోజన సౌకర్యం కల్పించినట్లు వివరించారు. కాగా గూడెబల్లూర్ జాతర ఉమ్మడిజిల్లాలో మన్యంకొండ, కురుమూర్తి ఉత్సవాల తరువాత జరిగే మూడో అతిపెద్ద వేడుక. ఇక్కడ నెలరోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా జాతర సందర్భంగా పశువుల క్రయ విక్రయాలు జోరుగా సాగుతాయి.

సర్వసభ్య సమావేశం రద్దు



సర్వసభ్య సమావేశం రద్దుచేసి బయటకు వచ్చిన సభ్యులు

దామరగిద్ద: మండల సర్వసభ్య సమావేశం అంటే ఆర్‌అండ్‌బీ అధికారులకు పట్టడం లేదని, ఎంపీపీ, ఎంపీడీఓలు ఫోన్‌లో సంప్రదించినా స్పందించడం లేదని ఎంపీపీ నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన ప్రారంభించిన సమావేశానికి వారు రాకపోవడంపై మండిపడ్డారు. మూడు నెలలుగా మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు మధ్యలో నిలిపి వేయడంపై వారు స్పందించడం లేదని ఆరోపించారు. రోడ్డు విస్తరణపై ఎవరితో మాట్లాడాలని అన్నారు. అధికారులు ఫోన్‌లోనూ స్పందించక పోవడంతో సభ రద్దు చేసేందుకు సభ్యులు తీర్మానించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు హాజరైనప్పుడే సభను నిర్వహించుకుందామని రద్దు చేయించారు. కాగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనం నుంచి సంజీవరాయ చౌరస్తా వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణం పనులను పూర్తిచేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజా ప్రతినిధులు వాపోయారు. స్వచ్ఛందంగా ఇళ్లు తొలగించేందుకు ముందుకు వచ్చిన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు నిలిపివేయడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చిన తాము ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, జెడ్పీటీసీ లావణ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘననివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాసులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన త్యాగాన్ని గుర్తుచేసుకుని కొనియాడారు. కార్యక్రమంలో రవికుమార్, వెంకటయ్య, సత్యనారాయణ, రాము, మోహన్, రఘువీర్, అర్జున్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : కలెక్టర్

నారాయణపేట: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకాంక్షించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లాలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతీ గృహాల్లో ఉండి 2022 పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభకనబరిచిన 11మంది విద్యార్థులను శాలువాలు కప్పి అభినందించారు. ఫాస్ట్ టాగ్ చేతి గడియారాలను బహుమతిగా అందించారు. ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షల్లో వసతి గృహ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు నిప్పు



డంపింగ్ యార్డులో చెలరేగుతున్న మంటలు

మరికల్: మండల కేంద్రం శివారులో ఉన్న గ్రామ డంపింగ్ యార్డుకు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో నిప్పు పెట్టారు. మంటలు చెలరేగుతుండడంతో చుట్టుపక్కల రైతులు గమనించి సర్పంచ్, కార్యదర్శులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు అక్కడికి వెళ్లి డంపింగ్ యార్డులో చెలరేగుతున్న మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తచెదారం ప్లాస్టిక్ కాలిపోవడంతో కిలోమీటర్ మేర మంటలు కనిపించాయి. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

• సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించిన ఏఎంఓ



కుమార్‌లింగంపల్లిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఏఎంఓ విద్యాసాగర్

నర్వ: మండలంలోని లక్కర్‌దొడ్డి, కుమార్‌లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలను ఏఎంఓ విద్యాసాగర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్కర్‌దొడ్డి పాఠశాలలో 12: 20 గంటలకే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కుమార్‌లింగంపల్లి పాఠశాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. స్పోర్ట్స్ మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేసి క్రీడలపై ఆసక్తిని పెంచాలన్నారు. హెచ్ఎంలు బల్‌రాం, రాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, సరస్వతి పాల్గొన్నారు.